
**MRR 69 TV**

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | సోమవారం 2 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# ప్రజల ఆకాంక్షలే మా అజెండా

- ప్రజల ఆకాంక్షలే మా అజెండా..
- వ్యవస్థల ప్రక్షాళనే ధ్యేయం
- రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్
- పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్న ముఖ్యమంత్రి
- మహిళలకు క్యూఆర్ కోడ్‌తో ఉచిత వైద్య పరీక్షల పథకం ప్రకటన
- కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యమన్న రేవంత్

**హైదరాబాద్**

విద్యార్థులు, యువకులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు నేడు, నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డిశుభాకాంక్షలు తెలియజేశారు. గత పదేళ్లలో గాడితప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రజా ఆకాంక్షల్ని నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే చర్యలు చేపట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందని, ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను - మిగతా3లో



## బాబుగారూ.. మీ అనుభవం ఏం నేర్పింది?

**గుంటూరు**



చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. రాజకీయానుభవంతో పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నానని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ, ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?. కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది.



## రాజీనామా చేస్తా..

- జగన్‌కి లోకేష్ ఓపెన్ ఛాలెంజ్
- 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తా
- మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు.
- 'మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు.

**ఇంటర్నెట్ డెస్క్**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ సెటైర్లు విసిరారు ఏపీ మంత్రి నారా లోకేష్. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు లోకేష్. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కా దు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ - మిగతా3లో

అరాచక శక్తులను కాపాడటానికి

## రాజకీయాన్ని వాడుకోవద్దు



**విజయవాడ**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మంగళవారం తెనాలిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. సోమవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెనాలిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని పర్యటన చేయాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. జగన్ ప్రభుత్వ హయాంలో తెనాలిని గంజాయి అడ్డగా మార్చేశారని విమర్శించారు. దీంతో పోలీసులు సైతం మిమ్మల్ని ఆపలేరనే విధంగా గంజాయి బ్యాచ్ తయారైందన్నారు. గతంలో తన స్నేహితుడి కుమారుడిని సైతం అడ్డుకొని దాడి చేశారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. అయితే ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థి బహిరంగ సభలో ఐదు నిమిషాల్లోనే ఎన్నిక - మిగతా3లో

# దేశంలోనే ఏపీ పోలీసులు టాప్

- రాష్ట్రంలోనే ఎన్టీఆర్ జిల్లా పోలీస్ విభాగంలో ఆదర్శవంతంగా తయారు కానుంది : ఎంపి కేశినేని శివనాథ్
- సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం
- ముఖ్యఅతిథులు హాజరైన హోం మంత్రి అనిత, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా
- నూతన భవనాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు
- హోం మంత్రి అనితకి స్వాగతం పలికిన ఎంపి కేశినేని శివనాథ్



**అంకుశం ప్రతినిధివిజయవాడ: జూన్ 2**

దేశంలోనే ఏపీ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు స్థానం ఉందని పోలీసులు సంస్కరణలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ మొదటి స్థానంలో ఉందని రాష్ట్రంలోనే పోలీస్ విభాగంలో ఎన్టీఆర్ జిల్లా ఆదర్శవంతమైన జిల్లాగా తయారు కానుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. సత్యనారాయణ పురంలోని ముత్యాలంపాడు స్ట్రీట్, జి.ఎస్.రాజు రోడ్ లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన సత్యనారాయణపురం మోడల్ పోలీసు స్టేషన్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎంపి కేశినేని శినవాథ్ పూలమొక్క నాటి నీళ్లు పోశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ కి ఎ.డి.సి.పి గుణ్ణం రామకృష్ణ స్వాగతం పలకగా. అనంతరం విచ్చేసిన హోం మంత్రి అనితకి ఎంపి కేశినేని శివనాథ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ భవనాన్ని హోం మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించగా, ఈ పోలీస్ స్టేషన్ లోని అధికారుల రూమ్లు, సెంట్రీ, రిసెప్షన్, మహిళా హెల్ప్ డెస్క్ లతోపాటు సి.డి.ఆర్.అనాలసిస్, సైబర్ క్రైమ్, సి.సి.టి.ఎన్.ఎస్., ఎల్.హెచ్.ఎం.ఎస్ , ఫెసియల్ రికగ్నైజేషన్ కెమెరాలు, మొదలగు విభాగాలను ఎంపి కేశినేని శివనాథ్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా,విజయవాడ సిపి రాజశేఖర్ బాబు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రత ల పరిరక్షణ కోసం సిసి కెమెరాలు, - మిగతా2లో

# అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి.





**పనిచేయని అధికారులపై చర్యలు తీసుకుంటాం**

**:లిజిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అంకుశం న్యూస్ గుత్తి,జూన్,02:** పి జి ఆర్ ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు.గుత్తి పట్టణం, ఆర్ఎస్ రోడ్ లోని వసుధ ఫంక్షన్ హాల్ నందు సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, రామ్మోహన్, మల్లికార్జున ,ఆనంద్, అనంతపురం,గుంతకల్ ఆర్డీవో లు కేశవనాయుడు,శ్రీనివాస్, వ్యవసాయ శాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులుపాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 490 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు నిర్దేశించిన గడువు లోపల సకాలంలో పరిష్కరించాలన్నారు.జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల,గ్రామస్థాయి అధికారులు కూడా పి జి ఆర్ ఎస్ అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి అర్జీకి నిర్ణీత గడువు ఉంటుందని ఆ గడువులోపలే అధికారులు సదరు అర్జీలను పరిష్కరించాలన్నారు. తాను క్షేత్ర స్థాయి పర్యటనలకు వచ్చినప్పుడు పి జి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కారం కాలేదని ఎవరైనా అర్జీదారుడు తన దృష్టికి తెస్తే సంబంధిత ఉద్యోగిని ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామస్థాయి అధికారులందరూ అర్జీలను అత్యంత జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు.ఆర్జీలు అన్నింటికీ ఎండార్స్మెంట్లను అర్జీదారులకు పంపడం జరుగుతోందన్నారు. ప్రజల నుండి పలుమార్లు అందే అర్జీలను పరిశీలించడానికి ఒక విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు.ఆ విధానంలో ముందుగా అర్జీ దారుని ఆధార్ నెంబర్తో గతంలో వారు ఏదైనా అర్జీలను ఇవ్వడం జరిగిందా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఇచ్చి ఉంటే ఏ ఏ సందర్భాల్లో ఇచ్చారో ఆ వివరాలన్నింటిని గులాబీ రంగు పేపర్ నందు నమోదై ప్రింట్ కావడం జరుగుతుందన్నారు. ఆ వివరాలను ఆధారంగా ఆ పిటీషన్ గతంలో ఎందుకు పరిష్కరించలేకపోయారో అధికారులు కూలంకుశంగా పరిశీలించాల్సి ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటి సీఈఓ రామసుబ్బయ్య, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్ కుమార్, డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి,డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, ఐ సి డి ఎస్ పి డి. నాగమణి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, స్థానిక తహసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియా గుత్తి, పామిడి, యాడికి మండలాల తహశీల్దార్లు, వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు ,తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే ఏపీ పోలీసులు టాప్







-మొదటిపేజీ తరువాయి

డ్రోన్స్, పోలీస్ స్టేషన్ ఆధునీకరణకు సహరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు, హోం మినిస్టర్ అనిత ఆధ్వర్యంలో రాబోయే రెండు మూడు ఏళ్లలో రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ మోడరన్ పోలీస్ స్టేషన్ గా తయారు అవుతుందన్నారు, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నేతృత్వంలో కార్పొరేట్ కార్యాలయానికి దీటుగా సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగిందని కొనియాడారు. ఈ పోలీస్ స్టేషన్ లో ఎవరైనా సంతకం చేయాల్సివస్తే...సంతకం కాకుండా థంబ్ ఇంప్రెషన్ వేసి వెళ్లిపోయే విధంగా బయో మెట్రిక్ సిస్టమ్ ఏర్పాటు చేయటం బాగుందన్నారు.ఇలాంటి మోడరనైజేషన్ రాష్ట్ర వ్యాప్తంగ జరగాలని ఆకాంక్షించారు.

ఇప్పటికే జిల్లాలో జగ్గయ్యపేట, విజయవాడ పశ్చిమ నియోజకవర్గాల్లో మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందని... అలాగే నందిగామ లో 80శాతం సీసీ కెమెరాలు నియోజకవర్గం అంతా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. . ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పై భారం పడకుండా దాతలు ముందు వచ్చి పోలీస్ స్టేషన్స్ ఆధునీకరణకు, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఎంపి కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు కె.జి.వి.సరిత తిరుమలేశ్వర రెడ్డి ., ఎ.బి.టి.ఎస్. ఉదయరాణి ., కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అరాచక శక్తులను కాపాడటానికి రాజకీయాన్ని వాడుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

పూర్తయిపోతుందన్నారని.. ఈ గంజాయి బ్యాచ్ను చూసుకునే ఆయన అలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. లా అండ్ ఆర్డర్ అంటే ఈ బ్యాచ్కు భయం లేకుండా తయారయిందని చెప్పారు. ఎన్నికల పోలింగ్ రోజు సుధాకర్ అనే వ్యక్తిని మీ పార్టీకి చెందిన గంజాయి బ్యాచ్ దాడి చేయడం నిజం కాదా? అని వైఎస్ జగన్ను మంత్రి నాదెండ్ల మనోహర్ సూటిగా ప్రశ్నించారు. అరాచక శక్తులను కాపాడటానికి రాజకీయాన్ని వాడుకో వద్దంటూ మాజీ సీఎం వైఎస్ జగన్కు హితవు పలికారు. తెనాలి పర్యటనపై ఆలోచించుకోవాలని వైఎస్ జగన్కు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. గత ఐదేళ్లలో ఈ బ్యాచ్ ఎంత మందిని ఇబ్బంది పెట్టారన్నారు. ఇక తెనాలిలోని ఐతా నగర్లో ఎంతో మంది తల్లులు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. గంజాయి మత్తు ద్వారా ఎంతో మంది యువత చెడు మార్గం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి కోసం ఒక యువకుడు తల్లినీ కొట్టడానికి కూడా వెనకాడటం లేదన్నారు. వల్లభా పురం అనే గ్రామంలో గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని చెప్పారు. మీ హయంలో లా అండ్ ఆర్డర్ కోసం మీరు ఏమి చేశారంటూ వైఎస్ జగన్ను ఆయన సూటిగా నిలదీశారు. తెనాలిలో పర్యటించి వైఎస్ జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో అమలాపురంలో కులాలు మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని చూసిన విషయాన్ని అప్పుడే మర్చిపోయారా? అంటూ వైఎస్ జగన్కు మంత్రి నాదెండ్ల మనోహర్ చురకలంటించారు.

## రాజీనామా చేస్తా..

-మొదటిపేజీ తరువాయి

సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' లో.. 'ఫేక్.. ఫ్యాక్ట్' అంటూ జగన్ ఫొటోతో కూడిన ఒక పోస్ట్ చేశారు.

ఆ పోస్ట్ లో లోకేష్ ఏం చెప్పారంటే.. 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్కు సిద్ధమా జగన్ రెడ్డి గారు?' అంటూ సవాల్ చేశారు నారా లోకేష్.

ఇంకా, నారా లోకేష్ తన పోస్ట్లో ఏమన్నారంటే.. 'మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబడుతున్నాం. కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం చూసి మీరు తట్టుకోలేకపోతున్నారు. ఈనో వాడండి కాస్త రిలీఫ్ వస్తుంది.' అంటూ సెటైరికల్ చురకలంటించారు నారా లోకేష్. మరి ఈ సవాల్ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటారో.. లేదో చూడాలి.ఇంటర్నెట్ డెస్క్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ సెటైర్లు విసిరారు ఏపీ మంత్రి నారా లోకేష్. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు లోకేష్. బురద జల్లి ప్యాలస్లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' లో.. 'ఫేక్.. ఫ్యాక్ట్' అంటూ జగన్ ఫొటోతో కూడిన ఒక పోస్ట్ చేశారు. ఆ పోస్ట్ లో లోకేష్ ఏం చెప్పారంటే.. 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం.

# శ్రీ శైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

**కర్నూలు :** తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం డ్యామ్కు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలోనే పలు నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు డ్యామ్ను పరిశీలించాయి. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు కిందపడే ప్రాంతంలో భారీ గుంత ఏర్పడి.. అది అంతకంతకూ పెరిగి పునాదులు బయటపడే వరకు వెళ్లింది అంటున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ శ్రీశైలం డ్యామ్ దుస్థితిపై గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. అసలు శ్రీశైలం డ్యామ్ ఎందుకు ప్రమాదంలో చిక్కుకుంది?.. ఎలా ఆ సమస్యను ఎలా పరిస్కరించాలనే చర్చ జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర ప్లంజ్పూల్ గుంత పెద్దది కావడం వల్ల డ్యామ్కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు.డ్యామ్ దగ్గర నీరు భూమిని కోసుకుంటూ వెళ్లడంతో.. డ్యామ్ అడుగు భాగానికి కూడా ఆ గుంత వ్యాపిస్తుందని.. దాని వల్ల డ్యామ్ పునాదులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇలా శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్వే నుంచి గేట్లు ఎత్తి నీళ్లు కిందకు వదిలిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు నేలపై పడితే గుంతలా ఏర్పడుతుంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరుగుతోంది.. శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచన సమయంలో నీళ్లు పడిన చోట భూమిపై గుంత ఏర్పడి ప్రాజెక్ట్ పునాదుల వరకు వెళుతోంది.. దానిని ప్లంజ్ పూల్ అంటారు. అలా నీళ్లు పడటంతో రివర్ బెడ్ను కోసేస్తోంది.. ఆ క్రమంలో గుంత పెద్దదిగగా మరుతుంది. అక్కడ గుంత చాలా లోతు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి 1980లోనే ఈ సమస్య ఉందని గుర్తించారు.. దాని కోసం యాప్రాన్ను రక్షణగా నిర్మించారు. అలాగే ఇబ్బందులు రాకుండా స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో ఎత్తు నుంచి నీళ్లు కిందపడినా భూమి కొట్టుకుపోకుండా ఉంటుంది. కానీ 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కూడా కొన్ని కొట్టుకుపోగా.. మరికొన్ని ధ్వంసం అయ్యాయి. ఆ గుంతను సెట్ చేయడానికి, అక్కడ మళ్లీ స్టీల్ సిలిండర్లు పెట్టడానికి, ఆ ప్లంజ్ పూల్ విస్తరించకుండా తక్షణ ఏర్పాట్లు చేయడానికి.. ఎడమ, కుడి వైపుల నది ప్రవాహం ఎక్కువగా వచ్చిన సమయంలో కొండచరియలు విరిగిపడకుండా, కోతకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. గతంలో రిపేర్లకు రెండున్న కోట్లు అడిగితే రూ.40 లక్షలే ఇచ్చారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. ప్లంజ్ పూల్ పూర్తిస్థాయిలో రీడిజైన్ చేయాలన్నారు. మోడ్రన్ జియో టెక్నికల్ ఎక్విప్మెంట్ ఉండాలని సూచించారు.. ఈ ఎక్విప్మెంట్ ఉంటే డ్యామ్కు ఇబ్బందులుంటే పసిగట్టి అలర్ట్



చేస్తుంది అంటున్నారు.గతంలోనే ఈ ప్లంజ్పూల్ గుంత వల్ల శ్రీశైలం డ్యామ్కు ఇబ్బంది ఉందని నిపుణుల బృందాలు హెచ్చరించాయి. అయితే ఇటీవల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై అధ్యయనం కోసం రూ.14 కోట్లు మంజూరు చేసింది అంటున్నారు. ప్రాజెక్టులోని ప్లంజ్పూల్ సమస్యపై అధ్యయనం చేయడానికి సీడబ్ల్యూపీఆర్సీకి అనుమతి ఇవ్వాలని ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే ఇటీవల దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో చర్చించారు. తెలంగాణ అధికారులు వెంటనే అధ్యయనం చేయించాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు సూచించింది. ప్రాజెక్టు ఇంజనీర్లు చంద్రబాబు ప్లంజ్పూల్ సమస్య, మరమ్మతుల గురించి వివరించారు. దీనిపై ఏపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది. అయితే ఆ తర్వాత ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులుపడలేదు అంటున్నారు

**నిండు కుండలా ప్రాజెక్టులు**

భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు పెడుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో?కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. జూరాల నిండుకుండలా ఉండగా? మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది.కొద్దిరోజులుగా ఏపీకి ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో కృష్ణమ్మ పరుగులు మొదలయ్యాయి. బేసిన్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ పరిధిలోని జూరాల నిండుకుండను తలపిస్తోంది. జూరాలతో పాటు సంకుశుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారుజూరాలకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో? కొన్ని గేట్లు కొంత మేర పైకి ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు.ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో డ్యామ్ లోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది ఉదయం రిపోర్ట్ ప్రకారం?. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 826 దాటింది. నీటినిల్వ 46 టీఎంసీలకుగా నమోదైంది. ఎగువ నుంచి 55,999 క్యూసెక్కుల వరద వస్తుండగా?ఔట్ ఫ్లో 800 ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో? నీటినిల్వలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరికొన్ని రోజులు పడుతుంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తారు. ఎగువ రాష్ట్రాల్లోనే కాకుండా ఏపీలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో?. శ్రీశైలం ప్రాజెక్ట్ ఈసారి ముందుగానే నిండటం ఖాయంగానే కనిపిస్తోంది.మరోవైపు నాగార్జున సాగర్ లో పరిస్థితి చూస్తే ఇవాళ ఉదయం రిపోర్ట్ ప్రకారం నీటిమట్టం 512.4 గా ఉంది. ఇక 135.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 10,176 గా ఉండగా? 10,176 క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఇక పులిచింతల ప్రాజెక్టు వద్ద పరిస్థితి చూస్తే?. 159.77 అడుగుల నీటిమట్టం ఉంది. 25.29 టీఎంసీల నీటి నిల్వ ఉంది.ఇన్ ఫ్లో నిల్ ఉండగా? ఔట్ ఫ్లో 300 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత? గేట్లు ఎత్తితే పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది

# యోగాసనాలతో శారీరక రుగ్మతలు దూరం





**- జనవరిలో గుత్తి కోట ఉత్సవాలు నిర్వహించేందుకోసం రూ. 50 లక్షలు మంజూరు**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**- గుత్తి కోట గుర్రపు శాలలో యోగాంధ్ర- 2025లో భాగంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్.వి, , జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు..**

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 02 :** 2026 జనవరి నెలలో గుత్తి కోట ఉత్సవాలు నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షలు మంజూరు కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. సోమవారం ఉదయం గుత్తి పట్టణంలోని గుత్తి కోట గుర్రపు శాలలో యోగాంధ్ర- 2025లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్.వి, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా పర్యాటక అధికారి జయకుమార్, జిల్లా అధికారులు, గుత్తి పట్టణ ప్రజలు, వివిధ శాఖలకు చెందిన మండల అధికారులు, గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, విద్యార్థినీ విద్యార్థులు,యోగా సాధకులు, గుత్తి కోట పరిరక్షణ సమితి సభ్యులు, తదితరులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన ప్రకారం యోగా మాసంలో భాగంగా జిల్లాలో 4 పర్యాటక ప్రదేశాలలో ఒకటైన గుత్తి కోటను యోగాంధ్ర కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. చారిత్రాత్మకమైన గుత్తి కోటలో ఈరోజు ఉదయం 7.00 గంటల నుంచి 8:30 వరకు యోగా అభ్యాసాన్ని చేయడం జరిగిందన్నారు. ముందుగా కోట కింద నుంచి పైకి 20 నిమిషాలు ఎక్కడం ఒక వ్యాయమమని, పైకి వచ్చాక స్ట్రెచ్చింగ్ ఎక్సర్సైజ్ చేసుకొని యోగా చేయడం జరిగిందని, దాదాపు వేల మంది జిల్లా, మండల అధికారులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు, యోగా సాధకులు అందరితో కలిసి చల్లని గాలితో చక్కటి వాతావరణంలో యోగా చేయడం చాలా ఆహ్లాదకరంగా, సంతోషంగా ఉందన్నారు. అందరూ యోగాని మన జీవితంలో భాగం చేసుకుంటూ ఆరోగ్యమైన జీవితాన్ని తీర్చిదిద్దుకుంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, దాని ద్వారా ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం



చేసుకునేందుకు వీలుంటుందన్నారు. తద్వారా ఆసుపత్రులలో రోగుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. గుత్తి కోటను అభివృద్ధి చేయాలని స్థానిక సంఘాలు, ప్రజలు అడగడం జరిగిందని, ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని, గుత్తి ఉత్సవాలు వచ్చే ఏడాది జనవరి నెలలో నిర్వహించడానికి ప్రభుత్వం 50 లక్షలు మంజూరు చేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖకు చెందిన యోగా గురువులు గురు రాజారావు, కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి





**జిల్లాలో 4 లక్షల మొక్కలు నాటాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జూన్,2 :**శ్రీ సత్య సాయి జిల్లా లో ప్రజల నుంచిప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని %ూ+=ూ% అమలలో భాగంగా %ూ+=ూ% సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 226 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విరివిగా మొక్కలు నాటాలి సుమారు నాలుగు లక్షల మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు, బుక్కపట్నం మండలం ప్రధాన కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నందు బస్సులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వివిధ సంక్షేమ పథకాల అమలలో 100 శాతం ప్రజలు సంతృప్తిగా ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు , పశుసంవర్ధక శాఖ జెడి సుభదాస్, సెరికల్చర్ %జీణ% పద్మావతి, APMIP PD సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, LDM రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి,, క్రీడల శాఖ అధికారి ఉదయ భాస్కర్, వివిధ శాఖల అధికారులు తదితరులు0 పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం" పోస్టర్ ను ఆవిష్కరించిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 2:** వెన్ను పోటు అంశం పై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ జూన్ 4వ తారీఖున జరగబోయే "వెన్నుపోటు దినోత్సవ" కార్యక్రమాన్ని ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయండని పార్టీ శ్రేణులకి పిలుపునిచ్చారు.. కేతిరెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసింది. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోంది. ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదు. దానిని ప్రశ్నించకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరు. అధికారంలో వచ్చిన తొలిరోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ, ఏడాదిలోనే తొంబై తొమ్మిదిశాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌ది. అలాగే విప్లవాత్మక వ్యవస్థలను సృష్టించి, ఆచరణలోకి తీసుకువచ్చి, ప్రజల వద్దకే సుపరిపాలనను తీసుకువెళ్ళి అందించి చరిత్ర సృష్టించారు. దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ, అరాచక పాలనను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు చవిచూపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎటువంటి దారుణాలకు పాల్పడవచ్చో కూడా చంద్రబాబు నిరూపించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలపై ఆనాడే వైయస్ జగన్ స్పందిస్తూ, వాటిని అమలు చేసే ఉద్దేశం చంద్రబాబుకు లేదని, ప్రజలను మోసం చేయడానికే ఇటువంటి హామీలు ఇస్తున్నారని చాలా స్పష్టంగా చెప్పారు.

ఇప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చాలా కష్టమని చెబుతున్నారు. సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువస్తానంటూ మాట్లాడిన చంద్రబాబు ఇప్పుడు పీ-4 అంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారు. పేదరికంను నిర్మూలించే బాధ్యత నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి మోసం బహుశా ఎక్కడా మనకు కనిపించదు. 1995లో సొంత మామనే వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తరువాత 1999, 2014, 2024లోనూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. గతంలో హామీలను అమలు చేస్తానంటూ అబద్దాలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు బరితెగించి, హామీలను అమలు చేయడం కుదరదంటూ అడ్డంగా మాట్లాడుతున్నాడని తెలిపారు..

ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## వడ్లమూడి వారి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని, కాకొల్లు



**కనిగిరి జూన్ 1 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ ఎండి వడ్లమూడి నాగేంద్ర శ్రీమతి లక్ష్మీ శిరీష దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం తాడేపల్లి లోని వి.ఆర్ అపార్ట్మెంట్స్ లో నిర్వహించారు. ఈ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు పాల్గొని వడ్లమూడి నాగేంద్ర దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, వడ్లమూడి ని దారపనేని పట్టు వస్త్రంతో సత్కరించారు, కాకోల్లు నాగేశ్వరరావు మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ శ్రీ సీతారాముల చిత్రపటాన్ని బహుకరించారు. వడ్లమూడి హరికృష్ణ, నాగార్జున, అల్లు శ్రీనివాసులు, దుద్దుకూరి లక్ష్మణ్, కాకొల్లు బాబురావు, నంబూరి నరసింహారావు, బురగా వెంకటేశ్వర్లు, పర్వతనేని బద్రీనాథ్, మన్నం వెంకటస్వామి, కామిరెడ్డి లక్ష్మణ్, మాగంటి మాధవ, ఏనుగంటి వెంగళరావు, కొట్టే సాయి తదితరులు వడ్లమూడి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రేషన్ షాపులకు ప్రారంభించిన కూటమి నేతలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 02:** ఒకప్పుడురేషన్ సరుకులు చౌకుడిపోలువద్ద ఇచ్చే విషయం తెలిసిందే కాగా వైఎస్సార్ పార్టీ వచ్చిన తరువాత వ్యాన్ ద్వారా ఇంటి ఇంటికి రేషన్ ఇస్తామని తీసుకు వచ్చిన పథకం సరిగా అమలు సరిగా అమలు అమలు కాకపోవడం ఏ టైమ్ కి వ్యాన్ వస్తుందోతెలియక ఇబ్బంది పడటం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆవిదానం ప్రజలకు ఇబ్బంది ఉండడం గమనించిన కూటమి ప్రభుత్వం పాత విధానం ద్వారా చౌకడిపో దగ్గర సరుకులు ఇచ్చే విధంగా కొత్త రేషన్ అమలు లో బాగంగా కుమ్మరి వీధి లో ఉన్న డిపో నెంబరు5, తరువాత అనపర్తి బాపనమ్మ గుడి లో ఉన్న డిపో నెంబరు10లోరేషన్ షాప్ లు ప్రారంభించి సరుకులు పంపిణి చేసినవారిలో మండల ఎంఆర్ఒ, కూటమి నాయకులు దత్తుడుశ్రీను, ఓగిరెడ్డి రాధ, కె.సురేష్,వీరన్న, టి.సత్తిరెడ్డి, టి.చంటి రెడ్డి, ఎన్.నాగిరెడ్డి ఉన్నారు.

## తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి కుటుంబం.



తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 02: తిరుపతిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న వారిలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు,మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి నల్లమిల్లి సత్యవతి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘ దంపతులు,డాక్టర్ నల్లమిల్లి సనాతని,ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గిరి ప్రకాష్ రెడ్డి సుమల దంపతులు,ఆవుల మనీష్ రెడ్డి,కొయ్యాలమూడి శ్రీనివాస్ ప్రసాదిని దంపతులు ఉన్నారు.

## వడ్డే ఓబన్న నేటి తరానికి స్ఫూర్తి

**వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణలో పరిటాల శ్రీరామ్**

**కార్యక్రమంలో పాల్గొన్న అంజినప్ప, వెంకట్, మధుసూదన్ రెడ్డి**

**మీరు వేసే ప్రతి అడుగులో పరిటాల కుటుంబం తోడుంటుందన్న శ్రీరామ్**





**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 2:** తొలితరం స్వాతంత్ర సమరయోధుడు రేనాటి వడ్డే ఓబన్న అంటే ఒక వ్యక్తి కాదని.. ఆయన ఒక సైన్యం, ఒక తిరుగుబాటు, ఒక యుద్ధం, ఒక స్నేహం, ఒక నాయకత్వం అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని సిరికల్చర్ కార్యాలయం సమీపంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజినప్ప, టీడీపీ వడ్డెర సాధికారసమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి, వడ్డెర కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా పరిటాల శ్రీరామ్ కు వడ్డెర్లు ఘన స్వాగతం పలికారు. విగ్రహావిష్కరణ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇంజనీరింగ్ నైపుణ్యంతో నిర్మాణాలు జరుగుతున్నాయని.. కానీ ఆ రోజుల్లో ఎలాంటి చదువు లేకుండా నగరాల్ని నిర్మించిన ప్రావీణ్యులు వడ్డెర్లు అని కొనియాడారు. అంతటి నైపుణ్యం ఉన్న వడ్డెర్లు నేటికీ వెనుకబడి ఉన్నారన్నారు. అయితే ఈ కులంలో కూడా చాలా మంది ఉన్నత శిఖరాలకు వెళ్లారని.. అలాంటి వారు సాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఒక వడ్డెర అని.. ఆయన నాయకత్వంలో పని చేయటం పట్ల గర్వపడుతున్నామన్నారు. వడ్డెర్లలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉందని.. వారి హక్కుల సాధన కోసం వేసే ప్రతి అడుగులో పరిటాల కుటుంబం ఉంటుందన్నారు. మేము గ్రామంలో సోదరులు, బంధువుల్లా కలిసి ఉన్న రోజులు మర్చిపోలేదన్నారు. ఎంతో కష్టమైన రాళ్లు కొట్టే వృత్తిలో చాలా మంది ప్రమాదవశాత్తు చనిపోతుంటారని.. అలాంటి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా వచ్చేలా కృషి చేస్తామన్నారు. అటవీ ప్రాంతంలో రాళ్లు కొట్టేందుకు అనుమతులు లేక రైడ్స్ జరుగుతుంటాయని.. ఇలాంటి అనేక సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, గత టీడీపీ ప్రభుత్వంలో కుల వృత్తుల వారికి పని ముట్లు ఇచ్చారని.. ఇప్పుడు కూడా అవి వచ్చేలా ప్రభుత్వంతో మాట్లాడతామన్నారు. వడ్డెర్ల కోసం ఎంత దూరమైనా నడిచేందుకు నేను సిద్ధంగా ఉంటానని శ్రీరామ్ స్పష్టం చేశారు...


# బహుగ్రంథ రచయిత రమేష్ నారాయణ

– పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 2 :** విభిన్న అంశాలపై ప్రతిభావంతమైన రచనలు చేసిన విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ బహు గ్రంథ రచయిత అని అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రశంసించారు. విద్యావేత్త, రచయిత, అనువాదకులు, సామాజికవేత్తగా ఆయన బహుముఖ సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. మహమ్మద్ ప్రవక్త జీవితం గురించి డా. రమేష్ నారాయణ రచించిన పుస్తకాన్ని సోమవారం రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె ఎం షకీల్ షఫీతో కలిసి దగ్గుపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన కీర్తి గడించారని పేర్కొన్నారు. విద్య, సాహిత్య, సామాజిక, సాంస్కృతిక, చారిత్రక రంగాలపై రమేష్ నారాయణకు లోతైన అవగాహన ఉందన్నారు. 75 సంవత్సరాల వయసులో కూడా నిత్య చైతన్యశీలిగా సామాజిక బాధ్యతను నెరవేరుస్తుండటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, మాతృభాషా గిడుగు పురస్కారం, ఏపీ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారని వివరించారు. జంతు శాస్త్రంలో పరిశోధన చేసి, శ్రీ సాయిబాబా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గా సుదీర్ఘ సేవలందించారని గుర్తు చేశారు. వైజ్ఞానిక సామాజిక శాస్త్రాలు, సాహిత్య విమర్శ గ్రంథాలు, తాత్విక గ్రంథాలు, జానపద వాఙ్మయం, ఆధునిక తెలుగు కావ్యాల అనువాదం, అనేక ఆంగ్ల అనువాదాలు, పాపులర్ సైన్స్ వ్యాసాలు, ఆకాశవాణి ప్రసంగాలు, అనంత జానపద గేయాల ఆంగ్లం వాదం వంటి రచనలు రమేష్ నారాయణ ప్రతిభకు నిదర్శనమన్నారు. పలు సాహిత్య సాంస్కృతిక సామాజిక చారిత్రక సంస్థలతో సుదీర్ఘ అనుబంధం కలిగిన రమేష్ నారాయణ శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ మాజీ సభ్యులు కె ఎం సఫీవుల్లా, పలువురు ముతవల్లిలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




# ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ఇస్తాం





మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అశోక్ నగర్ లో 65లక్షలతో మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ముతవల్లులు, మత పెద్దలు

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 2:** వచ్చే రంజాన్ నుంచి ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం రంజాన్ తోఫా అందిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని అశోక్ నగర్ లో 65 లక్షలతో నిర్మించిన మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ను ఆయన ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులతో కలిసి ప్రారంభించారు. షకీల్ షఫీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మసీదు కె.ఎం సఫివుల్లా వివిధ రాష్ట్రాల నుంచి ముతవల్లులు, మత పెద్దలు, ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఏడు నెలల క్రితం ఇదే మసీదుకు తానే భూమి పూజ చేశానని ఇప్పుడు ఆ మసీదు ప్రారంభోత్సవం కూడా తన చేతుల మీదుగా జరగడం ఆనందంగా ఉందన్నారు. ఇంతమంది మతపెద్దలు ముతవల్లుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతినిత్యం ముస్లిం, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న షకిల్ షఫీ ఈ కార్యక్రమానికి తనను ప్రత్యేక ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక హజ్ యాత్ర, దుల్హన్ పథకం, షాదీఖానాలకు సహకారం అందిస్తోందన్నారు. నగరంలో మొత్తం 125 మసీదులు ఉన్నాయని అక్కడ ఏమైనా మరమ్మతులు, మౌళిక సదుపాయాల కోసం నిధులు వచ్చేలా తన వంతుగా సహకరిస్తానన్నారు. కబరస్థాన్ లో కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్, స్ట్రీట్ లైట్లకు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నగరంలో ముస్లిం సోదరులకు ఏ ఇబ్బంది ఉన్నా.. తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మరోవైపు కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ ఏడాది కాలంలోని అనేక అంశాల్లో సానుకూలంగా స్పందించిందన్నారు. ముస్లింల సంక్షేమానికి, భద్రతకు ఈ ప్రభుత్వం అండగా ఉందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఏపీ ఈ విషయంలో రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. షకిల్ షఫీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం మైనార్టీలకు వ్యతిరేకమంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. కోటి రూపాయలతో కబరస్తాన్ నిర్మాణ పనులు చేపట్టారంటే..ఈ ప్రభుత్వం ఎంత అండగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇలాంటి విమర్శలను తిప్పికొడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి వైపు కలసి నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజా ఫిర్యాదులకు చట్టపరిధిలో పరిష్కారం చూపండి

జిల్లా ఎస్పీ పి.జగదీష్

PGRS ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సెల్ సిస్టం) కార్యక్రమానికి 103 వినతులు



**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం జూన్ 2:** అనంతపురం జిల్లాలో వివిధ నియోజకవర్గాల ప్రజల నుంచివివిధ సమస్యలు, బాధలతో వచ్చే పిటీషనర్లు సంతృప్తి పొందేలా ప్రజా ఫిర్యాదులకు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన %ూ+=ా% ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సెల్ సిస్టం) కార్యక్రమానికి 103 వినతులు వచ్చాయి. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుంచి ఎస్పీ గారు పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడారు. ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆర్థిక పరమైన సమస్యలు, తదితర విషయాలపై పిటీషన్లు వచ్చాయి. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## సి.ఐ చిన్న గౌస్ దంపతులను ఘనంగా సత్కరించిన అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్



**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం జూన్ 2:** పోలీసుశాఖకు సుమారు మూడున్నర దశాబ్దాల సేవలందించి పదవీ విరమణ పొందిన సి.ఐ చిన్నగౌస్ ను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఘనంగా సత్కరించారు. మే నెల 31 వ తేదీన ఉరవకొండ రూరల్ సి.ఐ గా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ చేశారు. ఈనేపథ్యంలో... సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో సి.ఐ దంపతులకు ఎస్పీ సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఏ ఉద్యోగి అయినా పదవీ విరమణ పొందడం సహజమన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలులోకెల్లా పోలీసుశాఖ కీలకమైందన్నారు. ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి వారి సాధకబాధకాల్లో మమేకమై సేవలందించే అవకాశం పోలీసుశాఖలోనే అధికంగా ఉంటుందన్నారు. సుమారు మూడున్నర నుండీ నాలుగు దశాబ్దాలు సమాజం కోసం అహర్నిశలు కష్టించి పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది జీవితాలు సార్ధకమన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ పాల్గొన్నారు.

## విద్యార్థులలో మానవ విలువలను పెంపొందించే వినూత్న కార్యక్రమం "సద్గమయ"





**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 2:** దేశ భవిష్యత్తుకు పునాదులైన విద్యార్థులలో హిందూ సనాతన ధర్మం బోధించి నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో టీటీడీ త్వరలో సద్గమయ అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టనుంది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోనిసమావేశ మందిరంలో టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం సోమవారం ఈ కార్యక్రమంపై అధికారులతో సమీక్షా నిర్వహించారు. విద్యార్థులలో సహనం, సానుభూతి, నిజాయితీ, కరుణ, విశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ వంటి అంశాలను పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండే అంశాలను శిక్షణ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన ఆదేశించారు. ముందుగా హెచ్ డి పీపీ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమం ప్రధాన అంశాలను వివరించారు. విద్యార్థులలో నైతికత, వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవ, నైపుణ్యాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల ప్రేమ– ఆప్యాయత–కృతజ్ఞత, కరుణ, సమగ్రతలను పెంపొందించడం ద్వారా విద్యార్థులను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమం మొదటగా టిటిడి పాఠశాలల విద్యార్థులతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆల్ ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి రాజ గోపాల్, ఎస్ ఈ మనోహరం, డిఈవో వెంకట సునీల్, వీజీవో శ్రీమతి సదా లక్ష్మి, సిఎంవో డాక్టర్ నర్మద, అదనపు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సునీల్, డిఈ ఎలక్ట్రికల్ శ్రీమతి సరస్వతి, ఎస్వీబీసీ ఓఎస్డీ శ్రీమతి పద్మావతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## "వెన్నుపోటు దినం" విజయవంతం చేద్దాం..!!





శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, శ్రీమతి ఉషశ్రీ చరణ్

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 2:**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించదలచిన "వెన్నుపోటు దినం" నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్వగృహం నందు "వెన్నుపోటు దినం" కార్యక్రమంపై పార్టీ నాయకులకు ఉషశ్రీ చరణ్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ ఇది అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడాల్సిన సందర్భమని ప్రజల ఆకాంక్షను ప్రతిబింబించే కార్యక్రమం కాబట్టి ప్రజలను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై వారి పక్షాన శాంతియుతంగా ఈ కార్యక్రమం చేపడుతోందని, వైయస్ఆర్‌సీపీ క్యాడర్ అంతా క్రియాశీలకంగా దీనిలో పాల్గొనాలని ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాడేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేశ్ రెడ్డి , మరియు రాప్తాడు,పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర హస్తకళల నూతన చైర్మన్ డా..పసుపులేటి హరి ప్రసాద్ ప్రమాణ స్వీకారం సందర్బంగా అభినందనలు



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 2:** రాష్ట్ర హస్త కళల చైర్మన్ డా.. పసుపులేటి హరిప్రసాద్ సోమవారం విజయవాడ అమరావతి తమ కార్యాలయం లో నూతన పదవీ స్వీకారం సందర్భంగా ఆయన కు ధర్మవరం జనసేన యువత నాయకులు అరిగెల భాస్కర్ అభినందనలు తెలిపి సన్మానం చేసారు.